నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

04.

తొలిసారిగా మెటావర్స్ సాంకేతికతలోకి మారబోతున్న తొలి దేశంగా తువాలు ఫిబ్రవరిలో గుర్తింపు పొందింది. ఈ దీవుల దేశంలో ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా 40 శాతం భూభాగం సముద్రంలో కలిసిపోయింది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఈ దశాబ్దం చివరినాటికే పూర్తిగా సముద్రంలో మునిగే ప్రమాదం ఉంది.

తువాలు

దీంతో భావి తరాలకు తమ దేశ అందాలు, సంస్కృతి, ఆచారాలు, ఆటపాటలు తదితరాలన్నీ అందించే ప్రయత్నాల్లో భాగంగా ఈ దేశాన్ని మెటావర్స్ సాంకేతికతతో డిజిటల్ దేశంగా రూపొందించి భద్రపరచనుంది. దీనికి ది మంకీస్, క్లైడర్ అనే రెండు సంస్థలు సాంకేతికంగా సహకరిస్తున్నాయి.

నైపుణ్యాలపై సర్వే

నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ 'ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ నైపుణ్యాల' పరంగా దేశవ్యాప్తంగా 15-29 ఏండ్ల మధ్య వయస్సుగల 11 లక్షల మందిపై సర్వే చేసి నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం దేశంలో 73 శాతం మంది యువతకు ఈ-మెయిల్ అటాచ్‌మెంట్ పంపడం రాదు, 10 శాతం యువతకు మాత్రమే స్ప్రెడ్ షీట్ ప్రాథమిక అంకగణిత సూత్రాలను ఉపయోగించగలిగే నైపుణ్యం ఉంది. 8 శాతం మంది యువతకు ఏదైనా సాఫ్ట్‌వేర్ ఉపయోగించి ఎలక్ట్రానిక్ ప్రజెంటేషన్ రూపొందించడం తెలుసు. 20 శాతం మందికి సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేయడం, ఇన్‌స్టాల్ చేయడం తెలుసు. 12 శాతం మంది ప్రింటర్, కెమెరా వంటి పరికరాల్లో కనెక్ట్ చేసి ఇన్‌స్టాల్ చేయగలరు. 97 శాతం మందికి కంప్యూటర్ ప్రోగ్రామ్ ఎలా రాయాలో తెలియదు.

nipuna
Every Wednesday Free Supplement
05.
27 డిసెంబర్ 2023
పేజీలు 8

సైన్స్ అండ్ టెక్నాలజీ

108వ సైన్స్ కాంగ్రెస్

- 108వ సైన్స్ కాంగ్రెస్ జనవరి 3 నుంచి 7 వరకు మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగింది. దీన్ని ప్రధాని మోదీ టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు.
- సైన్స్ కాంగ్రెస్ థీమ్- సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ విత్ ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ (మహిళా సాధికారతతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధనకు సైన్స్ అండ్ టెక్నాలజీ)

సాలిటరీ తరంగాలు

- అంగారక గ్రహ వాతావరణంలోఉండే సాలిటరీ తరంగాలను తొలిసారి ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమ్యాగ్నటిజం (ఐఐజీఎం) శాస్త్రవేత్తల బృందం జనవరి 16న గుర్తించింది.
- అంగారకుడి అయస్కాంత వలయం మ్యాగ్నటోస్ఫియర్‌లోని విద్యుత్తు క్షేత్రంలో చోటుచేసుకునే హెచ్చు తగ్గులను సాలిటరీ తరంగాలు అంటారు. వీటి ఉనికికి సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు కనుగొనలేదు. నాసా స్పేస్ క్రాఫ్ట్ మావెన్ అందించిన డేటాను విశ్లేషించి 450 సాలిటరీ తరంగాలను ఐఐజీఎం శాస్త్రవేత్తలు గుర్తించారు. వాతావరణంలోని ప్లాస్మా దశ, ఇతర భౌతికశాస్త్ర అంశాల గురించి అర్థం చేసుకోవడానికి ఈ తరంగాలు ఉపయోగపడతాయి.

స్టిరోఫామ్, పీఈటీ

- అమెరికా శాస్త్రవేత్తలు స్టిరోఫామ్, పాలి ఇథిలిన్ టెరాఫ్తలేట్ (పీఈటీ) అనే రెండు రకాల ప్లాస్టిక్ పదార్థాలు, మొక్కజొన్న పంట ఉప ఉత్పత్తి అయిన కార్న్‌స్టవర్‌ను కలిపి బయోచార్ (జంతువుల, మొక్కల వల్ల ఉద్భవించే బొగ్గు)ను జనవరి 18న రూపొందించారు. ఈ బొగ్గు నేలలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది. నేలను సారవంతం చేస్తుంది.

సెర్వావాక్

- సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి తొలి స్వదేశీ టీకా సెర్వావాక్‌ను అభివృద్ధి చేసింది. దీన్ని జాతీయ బాలికా దినోత్సవం, గర్భాశయ క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా ఈ హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా జనవరి 24న ఆవిష్కరించారు. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఈ టీకాను డీబీటీ, బిరాక్, బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో రూపొందించింది.

ఇంటిగ్రేటెడ్ హైడ్రోఫిజికల్ ఇన్వెస్టిగేషన్

- ఇంటిగ్రేటెడ్ హైడ్రోఫిజికల్ ఇన్వెస్టిగేషన్ విధానాన్ని జాతీయ భూభౌగోళిక అధ్యయన సంస్థ (ఎన్‌జీఆర్ఐ) అభివృద్ధి చేసింది. దీని ద్వారా భూగర్భంలో ఉన్న జలాల పరిమాణం పక్కాగా లెక్కించే వీలు కలుగుతుంది. రాతి నేలల్లో ముఖ్యంగా బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే ప్రాంతాల్లో నీటి జాడ, దాని పరిమాణం కచ్చితంగా అంచనా వేయడం ద్వారా ముఖ్యంగా రైతులకు మేలు కలుగుతుంది.

పృథ్వీ-2

- దేశీయంగా అభివృద్ధి చేసిన స్వల్పశ్రేణి బాలిస్టిక్ మిసైల్ పృథ్వీ-2ను ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి డీఆర్‌డీవో జనవరి 11న విజయవంతంగా ప్రయోగించింది. పృథ్వీ-2 ఉపరితలం నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే తరహా బాలిస్టిక్ క్షిపణి. ఇది 350 కిలోమీటర్లలోని లక్ష్యాలను ఛేదించగలదు.

ఎయిర్ నానోబబుల్

- రోపార్ ఐఐటీ శాస్త్రవేత్తలు వస్త్ర పరిశ్రమలో నీటి వినియోగాన్ని 90 శాతం తగ్గించే హరిత టెక్నాలజీని ఫిబ్రవరిలో అభివృద్ధి చేశారు. ఈ సాంకేతికతకు ఎయిర్ నానోబబుల్ అని నామకరణం చేశారు. వస్త్ర పరిశ్రమలో అద్దకం, బ్లీచింగ్ వంటి వివిధ దశల్లో కిలో వస్త్రం ప్రాసెసింగ్‌కు 200-250 లీటర్ల నీటిని వినియోగిస్తారు. దీంతో నీటి ఎద్దడితో పాటు కాలుష్య జలాల సమస్య కూడా ఏర్పడుతుంది. ఈ సమస్యను ఎదుర్కోవడానికి గాలి, ఓజోన్‌తో కూడిన నానో బబుల్స్ క్లీనింగ్ విధానాన్ని వీరు కనుగొన్నారు.

డబుల్ డెక్కర్ ఏసీ బస్సు

- దేశంలోనే మొదటి డబుల్ డెక్కర్ ఏసీ బస్సును ముంబయిలోని పౌర రవాణా సంస్థ అయిన బ్రిహన్ ముంబై ఎలక్ట్రిసిటీ సప్లయి అండ్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ వారు ఫిబ్రవరి 21న ప్రారంభించారు.

లెక్సీ

- దేశంలోనే మొదటి చాట్‌జీపీటీ ఆధారిత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టూల్‌ను బెంగళూరులోని వెలాసిటీ అనే సంస్థ ఫిబ్రవరి 16న అందుబాటులోకి తీసుకొచ్చింది. లెక్సీ పేరుతో ప్రవేశపెట్టిన ఈ టూల్ ఈ-కామర్స్ రంగంలో సహాయార్థం తీసుకొచ్చిన ఒక చాట్‌బాట్.

బ్లూ ఆల్కెమిస్ట్

- అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆరిజన్ సంస్థ చంద్రుడిపై ఉండే ధూళిని ఉపయోగించి సోలార్ సెల్స్, విద్యుత్తు ప్రసార తీగలను ఫిబ్రవరి 13న రూపొందించింది. మాల్టన్ రెగలిత్ ఎలక్ట్రోలైసిస్ అనే ప్రక్రియ ద్వారా ఈ సోలార్ సెల్స్ తయారు చేశారు. బ్లూ ఆల్కెమిస్ట్ అనే పేరును ఈ సోలార్ సెల్స్‌కు పెట్టారు. ఈ ప్రయోగం ద్వారా 99.99 శాతం స్వచ్ఛతలో సిలికాన్ ఉత్పత్తి చేశామన్నారు. ఇనుము, అల్యూమినియం లను కూడా ఈ ప్రక్రియలో సేకరించే అవకాశం ఉందని వెల్లడించారు. చంద్రుడిపైకి మనుషులను పంపే ప్రయత్నాలకు ఈ పరిశోధన ఉపకరిస్తుందని వివరించారు.

సుప్రీం కోర్టు ఏఐ వాదనలు

- కృత్రిమ మేధ, సహజ భాషా ప్రక్రియ సహాయంతో తొలిసారి భారత సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 21న వాదనలను ట్రాన్స్‌క్రిప్షన్ రూపంలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ధర్మాసనంలో తొలిసారి ప్రయోగం చేశారు.

ఖనన్ ప్రహరి

- అక్రమ మైనింగ్ వ్యవహారాలను నిరోధించేందుకు భారత ప్రభుత్వం మొబైల్ యాప్ 'ఖనన్ ప్రహరి'ని బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 13న ప్రారంభించింది. అదేవిధంగా వెబ్‌యాప్ 'కోల్ మైన్' సర్వైలెన్స్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టం (సీఎంఎస్ఎంఎస్)ను కూడా అందుబాటులోకి తెచ్చింది.

రీకాంబినెంట్ ప్రొటీన్ టూల్ బాక్స్

- మానవ శరీరంలోని ఏవైనా జీవకణాలను గుండె కణాలుగా మార్చే రీకాంబినెంట్ ప్రొటీన్ టూల్ బాక్స్ సాంకేతికతను గువాహటి ఐఐటీ పరిశోధకుల బృందం ఫిబ్రవరి 20న ఆవిష్కరించింది. ఈ బృందం చర్మ కణాలను గుండె కణాలుగా ఈ సాంకేతికత ద్వారా మార్చారు. ఈ విధానం దెబ్బతిన్న గుండె కణాలను తిరిగి మరమ్మతు చేయడానికి ఉపయుక్తంగా ఉంటుందని ఇలా తయారు చేసిన గుండె కణాలు కూడా సహజ గుండె కణాల వలె పనిచేస్తాయని వెల్లడించింది.

అస్త్ర

- డీఆర్‌డీవో అస్త్ర ఎయిర్ టు ఎయిర్ మిసైల్‌ను ఒడిశా తీరంలో ఫిబ్రవరి 21న విజయవంతంగా ప్రయోగించింది. ఎస్‌యూ-30ఎంకేఐ ఫైటర్ జెట్‌ల నుంచి ప్రయోగించే ఈ క్షిపణి వంద కిలోమీటర్ల కంటె ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాన్ని కూడా ఛేదించగలదు. ఈ క్షిపణిని తేజస్ మార్క్1ఎ, మిగ్-29 జెట్ అప్‌గ్రేడ్ యుద్ధ విమానాలకు సైతం అమర్చనున్నారు.

పీఎస్ఎల్‌వీ-సీ55

- ఇస్రో ఏప్రిల్ 22న చేపట్టిన పీఎస్ఎల్‌వీ-సీ55 ఉపగ్రహ వాహక నౌక ప్రయోగం విజయవంతం అయింది. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ నుంచి జరిపిన ఈ ప్రయోగంలో పీఎస్ఎల్‌వీ-సీ55 సింగపూర్‌కు చెందిన ఉపగ్రహాలు టెలియోస్-2, లూమ్‌లైట్-4 నిర్దేశిత కక్ష్యల్లోకి ప్రవేశపెట్టింది. ఇవి సింగపూర్ ఉపరితలాన్ని నిరంతరం పర్యవేక్షించడం, ఈ-నావిగేషన్, సముద్ర భద్రత పెంపొందించడం, ప్రపంచ షిప్పింగ్ కమ్యూనిటీకి సహకరించడానికి ఉద్దేశించిన ఉపగ్రహాలు.

నిసార్ ఉపగ్రహం

- భూవాతావరణంలో జరిగే నిగూఢ మార్పుల పరిశీలనకు అమెరికా, భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థలు నాసా, ఇస్రో కలిసి నిసార్ ఉపగ్రహాన్ని తయారుచేశారు. నిసార్‌లో ఉండే రెండు రాడార్లలో లాంగ్ రేంజ్ రాడార్‌ను అమెరికా, ఎస్-బ్యాండ్ రాడార్‌ను భారత శాస్త్రవేత్తలు రూపొందించారు. వీటిని అమెరికాలోని జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలో ఏక యూనిట్‌గా మార్చారు. అక్కడి ఉనంచి దీన్ని భారత్‌కు తరలించారు. దీన్ని వచ్చే ఏడాది భారత్‌లోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి కక్ష్యలోకి ప్రవేశపెడతారు.

పాండమిక్ ప్రిపేర్డ్‌నెస్ సెంటర్

PDPC
Pandemic and Disaster Preparedness Center

- సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 'ఇన్ఫెక్షియస్ డిసీజెస్, పాండమిక్ ప్రిపేర్డ్‌నెస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కేంద్రంలో నెలకొల్పడానికి ఫిబ్రవరి 19న చర్యలు చేపట్టారు.

రక్తహీనతను గుర్తించే యాప్

- స్మార్ట్ ఫోన్‌తో తీసిన చిత్రాల విశ్లేషణ ద్వారా పిల్లల్లో రక్తహీనతను గుర్తించే సాంకేతికత (యాప్)ను అమెరికా, ఘనా శాస్త్రవేత్తలు సంయుక్తంగా మార్చిలో అభివృద్ధి చేశారు. ఘనా సహా మధ్యాదాయ, పేద దేశాల్లో సులువుగా చిన్నారుల్లో రక్తహీనతను గుర్తించేందుకు దీన్ని వినియోగిస్తున్నారు.

ప్రష్యన్ బ్లూ

- అణు ప్రమాదాలు, అణుధార్మికత, వికిరణ అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే నిమిత్తం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అభివృద్ధి చేసిన ఔషధం 'ప్రష్యన్ బ్లూ'కు భారత ఔషధ నియంత్రణ సంస్థ (డీసీజీఐ) అనుమతులు జారీ చేసింది.

పక్వ శాతం గుర్తించే సెన్సర్

- పండ్ల పక్వ శాతాన్ని గుర్తించే సెన్సర్‌ను ఐఐటీ జోధ్‌పూర్, ఢిల్లీ పరిశోధకుల బృందం సంయుక్తంగా మార్చిలో అభివృద్ధి చేసింది.

ఎల్‌వీఎం-3

- ఇస్రోకు చెందిన ఎల్‌వీఎం-3 (లూనార్ వెహికిల్ మార్క్-3) వాహక నౌక ద్వారా మార్చి 26న ఒకేసారి 36 ఇంటర్నెట్ కమ్యూనికేషన్ శాటిలైట్లను నిర్దేశిత కక్ష్యల్లోకి ప్రవేశపెట్టారు. శ్రీహరి కోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం జరిగిన ఈ ప్రయోగంలో ఒకేసారి 5,805 కిలోల పేలోడ్స్‌తో వాహక నౌక విజయవంతంగా దూసుకెళ్లింది.

నింగిలోకి ఒకేసారి 76 శాటిలైట్లు

- బ్రిటన్‌కు చెందిన వన్ వెబ్ సంస్థ 76 శాలిలైట్లను నిర్దేశిత కక్ష్యల్లోకి పంపేందుకు ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. గతేడాది అక్టోబర్‌లో 23 శాటిలైట్లను తీసుకెళ్లగా ప్రస్తుతం మరో విడతగా 36 శాటిలైట్లను పంపారు.





ఏఐఎస్ ఫర్ ట్యాక్స్ పేయర్స్

- ఏఐఎస్ ఫర్ ట్యాక్స్ పేయర్స్ అనే యాప్‌ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ఆదాయ పన్ను విభాగం మార్చిలో అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా పన్ను చెల్లింపుదారులు తమ వార్షిక సమాచార నివేదిక (మాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్-ఏఐఎస్), పన్ను చెల్లింపుదారుల సమాచారం (ట్యాక్స్ పేయర్స్ ఇన్ఫర్మేషన్ సమ్మరీ-టీఐఎస్) చూసుకునే వీలుంది. అదేవిధంగా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు.

సనా

- దేశంలోనే ఏఐ ఆధారిత తొలి న్యూస్ యాంకర్ 'సనా'ను ఆజ్‌తక్ న్యూస్ చానల్ మార్చినెలలో ప్రవేశపెట్టింది. గూగుల్ టెక్ట్స్-టు-స్పీచ్ ఇంజిన్ సాంకేతికత ఉపయోగించి ఈ ఆర్టిఫీషియల్ యాంకర్ వార్తలు చదువుతుంది.



ఆల్ఫా సైన్యూక్లిన్ సీడ్ యాంప్లిఫికేషన్ ఎస్సే

- 'ఆల్ఫా సైన్యూక్లిన్ సీడ్ యాంప్లిఫికేషన్ ఎస్సే' అనే కొత్త జియోమాగ్నస్టిక్ పద్ధతిని ఏప్రిల్ 13న కనిపెట్టారు. ఈ వ్యాధికి సంబంధించిన అసాధారణ ప్రొటీన్లను గుర్తించడం ద్వారా లక్షణాలు ప్రారంభానికి ముందే చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు ఈ వ్యాధిని గుర్తించేందుకు ఎలాంటి పరీక్ష లేదు.

జ్యూస్

- గురుగ్రహం, దానిచుట్టూ ఉన్న ఉపగ్రహాలపై ఉన్న నీటి జాడలు, జీవుల ఆనవాళ్లను పసిగట్టేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ 'జ్యూస్' వ్యోమనౌకను దక్షిణ అమెరికాలోని ఫ్రెంచ్ గయానా నుంచి ఏరియన్ రాకెట్ ద్వారా ఏప్రిల్ 14న ప్రయోగించింది. ఈ వ్యోమ నౌక గురుగ్రహాన్ని చేరడానికి 8 ఏళ్లు పడుతుంది.

తెలంగాణ

శాంతకుమారి

జూన్ 11న తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తొలిసారి ఒక మహిళా అధికారి శాంతకుమారి నియమితులయ్యారు. ఆమె 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. శాంతకుమారి ఈ పదవిలో 2025 ఏప్రిల్ వరకు కొనసాగుతారు.

తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం

ఫిబ్రవరి 6న అప్పటి ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్‌రావు తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం (సర్వే)ను విడుదల చేశారు. ఈ సర్వే నివేదిక ప్రకారం రాష్ట్ర జీఎస్‌డీపీ 13.27 లక్షల కోట్లు కాగా రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో సేవల రంగం ప్రథమ స్థానంలో కొనసాగుతుంది. తర్వాతి స్థానాల్లో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం ఉన్నాయి.

- రాష్ట్ర తలసరి ఆదాయంలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా హనుమకొండ జిల్లా చివరిస్థానంలో ఉంది.
- అడవుల విస్తీర్ణం పెరుగుదలలో తెలంగాణ దేశంలోనే తొలిస్థానంలో ఉందని ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021లో ధ్రువీకరించింది. దేశంలో మండలాల సగటు జనాభా అతితక్కువగా ఉన్న రాష్ట్రం తెలంగాణ అని సర్వేలో వెల్లడైంది.

దుండిగల్ పోలీస్ స్టేషన్

- తెలంగాణలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా దుండిగల్ ఠాణా ఎంపికైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏటా దేశవ్యాప్తంగా ఎంపిక చేసే అత్యుత్తమ పోలీస్ స్టేషన్స్ అవార్డుకు 2022 సంవత్సరానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ ఎన్నికైంది. ఫిబ్రవరి 20న ఈ అవార్డును అందించారు.

సేంద్రియ అటవీ ఉత్పత్తులు

- తెలంగాణ రాష్ట్ర సేంద్రియ అటవీ ఉత్పత్తులకు ఫిబ్రవరిలో అంతర్జాతీయ గుర్తింపు లభించింది. సుమారు 45 వేల ఎకరాల్లో కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి అటవీ డివిజన్లలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీఎస్ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో సేంద్రియ పద్ధతుల్లో అటవీ ఉత్పత్తులు సాగు చేస్తున్నారు. వీటి నాణ్యతను గుర్తించిన జర్మనీకి చెందిన ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ (ఎఫ్ఎస్‌సీ) సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఈ మేరకు ఐదేండ్ల పాటు తమ లోగోను, రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తులపై వినియోగించుకునేందుకు ఎఫ్ఎస్‌సీ అనుమతించింది.

ఎస్‌పీడీసీఎల్

- వినియోగదారులను సౌర విద్యుత్ వైపుగా ప్రోత్సహించినందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పీడీసీఎల్)కు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 'సోలార్ రూఫ్ టాప్ ఎనర్జీ' (సిల్వర్) క్యాటగిరీలో అవార్డు దక్కింది. ఫిబ్రవరి 24న నిర్వహించిన గ్రీన్ ఊర్జా అవార్డ్స్ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు.

ఆచార్య ఎన్ గోపీకి అవార్డు

- ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారం 2023కు ఆచార్య ఎన్ గోపీ జూన్ 19న ఎంపిక య్యారు. ఈ అవార్డు ఇదే సంవత్సరం నుంచి ఇవ్వడం ప్రారంభించారు. దీన్ని భారత జాగృతి సంస్థ ఏర్పాటు చేసింది. ఎన్ గోపీ ఇప్పటివరకు 53 పుస్తకాలు రచించగా అందులో 23 కవితా సంకలనాలు, ఏడు వ్యాస సంకలనాలు, ఐదు అనువాదాలు ఉన్నాయి.

గాడ్గె మీనాక్షి

- అన్ని విభాగాల్లో స్వచ్ఛ గ్రామంగా, ఓడీఎఫ్ ప్లస్ మోడల్‌గా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కె) గ్రామాన్ని తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచినందుకు ఆ గ్రామ సర్పంచి గాడ్గె మీనాక్షిని కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్-2023 పురస్కారానికి ఫిబ్రవరిలో ఎంపిక చేసింది. ఈ అవార్డును మార్చి 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు.

టి-వర్క్స్

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యాంగ్‌లి యూతో కలిసి దేశంలోని తొలి ప్రొటోటైపింగ్ కేంద్రం టీవర్క్స్‌ను రాయదుర్గంలోని టీహబ్ కేంద్రంలో ప్రారంభించారు. ఈ కేంద్రం 78,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ రూ.11.5 కోట్ల విలువైన ఇండస్ట్రీ గ్రేడ్ టూల్స్‌ను అందుబాటులో ఉంచారు. ఆవిష్కర్తలు, పరిశోధకులు ఎటువంటి నష్ట భయం లేకుండా తమ సృజనాత్మక ఆవిష్కరణలకు ఇక్కడ రూపునివ్వవచ్చు. ఇందులో మెటల్, త్రీడీ ప్రింటింగ్, ప్రింటెడ్ సర్క్యూట్ తదితర విభాగాలున్నాయి.

వంద శాతం ఓడీఎఫ్ ప్లస్

- గ్రామ పంచాయతీలన్నింటిలో వంద శాతం బహిరంగ మల మూత్ర విసర్జన రహిత (ఓడీఎఫ్ ప్లస్) స్టేటస్ సాధించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ సర్వేలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. దీనికి ఓడీఎఫ్ ప్లస్, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు తెలంగాణకు మార్చి 13న రెండు పురస్కారాలు ప్రకటించారు. దేశంలోనే వంద శాతం ఓడీఎఫ్ ప్లస్ స్టేటస్ సాధించిన తొలి, ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.

మూడు పీహెచ్‌సీలకు గుర్తింపు

- నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (NQAS) ధ్రువీకరణ ఇచ్చేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తున్న మూడు తెలంగాణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఏప్రిల్ 4న నాణ్యతా ప్రమాణ గుర్తింపు దక్కింది. యాదాద్రి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నిజామాబాద్ జిల్లా నందిపేట, మేడ్చల్ జిల్లా నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గుర్తింపును దక్కించుకున్నాయి.

హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్

- హైదరాబాద్ నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరంలో ఏప్రిల్ 15న ఆవిష్కరించిన అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది.

రాష్ట్ర బడ్జెట్



- ఫిబ్రవరి 6న అప్పటి ఆర్థిక మంత్రి హరీష్‌రావు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను శాసన సభలో ప్రవేశపెట్టారు. సంక్షేమం, వ్యవసాయరంగం అగ్ర ప్రాధాన్యంగా రూ.2,90,396 కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్ రూపకల్పన చేశారు.
- ప్రధాన కేటాయింపుల్లో సంక్షేమ రంగానికి రూ.34,416 కోట్లు, వ్యవసాయానికి రూ.26,831 కోట్లు, సాగునీటి రంగానికి రూ.26,885 కోట్లు కేటాయించారు.
- సాగు నీటి కేటాయింపుల్లో ఎక్కువ భాగం కాళేశ్వరం ప్రాజెక్టుకు కేటాయించారు. ఇందులో రూ.12,500 కోట్లు కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రంగానికి వడ్డీతో పాటు అసలు తిరిగి చెల్లించడానికి ఖర్చుపెట్టనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాదికి తీసుకునే కొత్త రుణాలతో కలిపి మొత్తంగా రాష్ట్ర అప్పులు రూ.4,86,302.61 కోట్లకు చేరుతాయని అంచనా వేశారు. దీని ప్రకారం ఈ బడ్జెట్‌లో కొత్తగా సంక్షేమ పథకాలు ప్రకటించలేదు. ప్రస్తుతం ఉన్న పథకాలకు కేటాయింపులు చేశారు.

సచివాలయానికి 'గోల్డ్ రేటింగ్'

- నూతన సెక్రటేరియట్‌ను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏప్రిల్ 30న ప్రారంభించారు. ఈ భవనం హుస్సేన్‌సాగర్ తీరంలో 10.5లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం, 265 అడుగుల పొడవు కలిగి 28 ఎకరాల ప్రాంగణంలో నిర్మించారు. ఈ నూతన సచివాలయానికి రాజ్యాంగ పిత డా.బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టారు. ఇది ఇండో-సార్సెనిక్ శైలిలో నిర్మితమైంది. అంటే ఇది భారతీయ, ఇస్లామిక్ నిర్మాణ శైలుల సమాహారం. దీనిలోని డోమ్స్ ఇస్లామిక్ శైలితోపాటు కాకతీయుల కాలంనాటి నిజామాబాద్‌లోని నీలకంఠేశ్వర స్వామి గుడి గుమ్మటాలను పోలి ఉంటాయి. అదే విధంగా వనపర్తి సంస్థానం, గుజరాత్‌లోని సారంగపూర్ హనుమాన్ దేవాలయ నిర్మాణ శైలులను కూడా ఈ భవన నిర్మాణంలో స్ఫూర్తిగా తీసుకున్నారు. దీంతో పాటు పర్యావరణహితంగా నిర్మించినందుకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి 'గ్లోల్డ్ రేటింగ్' లభించింది. ఈ విధంగా దేశంలోనే గోల్డ్ రేటింగ్ పొందిన తొలి సచివాలయంగా రికార్డు సృష్టించింది.

కేబుల్ బ్రిడ్జికి పురస్కారం



- లండన్‌కు చెందిన అంతర్జాతీయ సంస్థ అయిన గ్రీన్ ఆర్గనైజేషన్ ఇచ్చే 'గ్రీన్ యాపిల్' పురస్కారాలకు తెలంగాణ నుంచి ఐదు కట్టడాలు ఎంపికయ్యాయి. అద్భుత ధార్మిక కట్టడాల విభాగంలో యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, అందమైన కార్యాలయాల విభాగంలో రాష్ట్ర సచివాలయం, ప్రత్యేక కార్యాలయాల అంశంలో ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అద్భుత వారసత్వ పునరుద్ధరణకు గాను మొజాంజాహి మార్కెట్, వంతెనల విభాగంలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ఎంపికయ్యాయి. పురస్కారాల ప్రదానం జూన్ 16న లండన్‌లో జరిగింది.

సెక్యూరిటీ బ్యూరోలు

- తెలంగాణ శాంతిభద్రతల నిమిత్తం పోలీస్ శాఖలో రెండు కొత్త సంస్థలను మే 31న ప్రారంభించారు. మాదకద్రవ్యాల మాఫియా విస్తరణ, సైబర్ నేరాల వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో, తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలు ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌లో ఉన్న పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ బ్యూరోలకు 600 మంది సిబ్బందిని కేటాయించారు.

జీడీపీలో తెలంగాణ వాటా

- రాష్ట్ర అర్థ గణన శాఖ గత పదేళ్ల రాష్ట్ర ఆర్థికాభివృద్ధి నివేదికను జూన్ 17న విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం 2022-23లో జాతీయ తలసరి ఆదాయం 1.72 లక్షలు ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం 3,08732గా ఉంది. అదేవిధంగా రాష్ట్రం ఏర్పడే నాటికి 2014-15లో తెలంగాణ తలసరి ఆదాయపరంగా దేశంలో 10వ స్థానంలో ఉండగా ప్రస్తుతం ఒకటో స్థానానికి చేరింది. 2014-23 మధ్య తలసరి ఆదాయ సగటు వృద్ధి రేటు 12.1 శాతం గా ఉంది. ఇది దక్షిణ భారతదేశ రాష్ట్రాలన్నింటి కన్నా ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా గత పదేళ్లలో నాలుగు నుంచి ఐదు శాతానికి పెరిగింది. ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి తెలంగాణ ఏర్పడిన ఏడాది (2014-15 ఆర్థిక సంవత్సరం)లో 5.05 లక్షలు ఉండగా అది 2022-23 నాటికి 12.93 లక్షలు దాటింది.

అమరవీరుల స్మారక జ్యోతి

- తెలంగాణ కోసం అమరులైన వారిని నిత్యం స్మరించుకునేందుకు వీలుగా నిర్మించిన 'తెలంగాణ అమరవీరుల స్మారక జ్యోతిని' జూన్ 22న అప్పటి సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. దీన్ని హైదరాబాద్ హుస్సేన్ సాగర్ సమీపంలో 3.29 ఎకరాల విస్తీర్ణంలో రూ.177.50 కోట్ల ఖర్చుతో నిర్మించారు. ప్రమిదలో వెలుగుతున్న దీపంలా దీన్ని నిర్మించారు. ఈ స్మారకం ఎత్తు 150 అడుగులు కాగా దీపం ఎత్తు 26 మీటర్లు ఉంది. ప్రమిదను కాటన్ స్టీల్‌తో నిర్మించారు. ఈ జ్యోతి ప్రాంగణంలో ఫౌంటేన్ల మధ్య బంగారు పూత పూసిన తెలంగాణ తల్లి విగ్రహం ఉంది.

స్థానిక భాషల్లో తీర్పులు

- ఒక వ్యాజ్యంలో తెలంగాణ హైకోర్టు తెలుగులో తొలిసారి తీర్పును జూన్ 29న వెలువరించింది. జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ నగేష్ భీమపాకలతో కూడిన ధర్మాసనం ఈ చొరవ ప్రారంభించింది. ఇది ప్రజల సౌలభ్యార్థం తీసుకున్న చర్యగా ధర్మాసనం ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేరళ హైకోర్టు మలయాళంలో తొలిసారి తీర్పు చెప్పింది. ఈ విధంగా స్థానిక భాషల్లో తీర్పులు చెప్పిన తొలి, మలి హైకోర్టులుగా కేరళ, తెలంగాణ హైకోర్టులు చరిత్ర సృష్టించాయి.